# మల్లు నందినిపై పూలవర్షం

## అనంతసాగర్‌లో అపూర్వ స్వాగతం

**చింతకాని, కెరటం న్యూస్**

డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై అనంతసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నుండి 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. నందిని విక్రమార్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారు. మధిర నియోజకవర్గం చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో నిన్న సాయంత్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు అద్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క గారిలి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ లిమల్లు నందిని విక్రమార్క హాజరయ్యారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుండి 200 కుటుంబాలు నందిని విక్రమార్క చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు వారితో పాటు వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



**మల్లు నందినిపై పూలవర్షం...**

మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో ఆదివారం రాత్రి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్కకు గ్రామ కాంగ్రెస్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి మంగతాయమ్మ ఆధ్వర్యంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. తొలుత కొదుమూరు గ్రామంలో డిజిటల్, సోషల్ మీడియా ప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన మల్లు నందిని ఆదివారం రాత్రికి అనంతసాగర్ గ్రామానికి చేరుక్నురు. ఈ క్రమంలో గ్రామంలోని ప్రవేశించగానే భారీ సంఖ్యలో కార్యకర్తలు డీజేలు, డప్పులతో, బాణాసంచాలతో, కోలాటాలు, నృత్యాలతో భారీగా పూల వర్షం కురిపిస్తూ మల్లు నందిని విక్రమార్కపై పూల వర్షం కురిపించారు. సుమారు గంటపాటు గ్రామంలో పూలు చల్లుతూ ర్యాలీ చేపట్టారు. అనంతరం నూతలపాటి వెంకటేశ్వరరావు నివాసంలో ఏర్పాలు చేసిన సభలో వారు పాల్గొన్నారు.

**భారీ సంఖ్యలో కాంగ్రెస్ గూటికి చేరిక...**

అనంతసాగర్ గ్రామానికి చెందిన నూతలపాటి వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి మంగతాయమ్మ ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద ఎత్తున మల్లు నందిని విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ నందిని విక్రమార్క కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో అనంతసాగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చల్లా అచ్చయ్య, జానపాటి ఆదినారాయణ, సారిక వెంకటేశ్వర్లు, సాంబ, కాకర్ల పుల్లారావు, తన్నీరు కృష్ణయ్య, లతి, కణతాలపానయ్య, జక్కుల లక్ష్మణ్, దుమాల సుధాకర్, జక్కుల పద్మ, బాసిపొంగు సీతయ్య, కాకర్ల శ్రీదేవి, కనపర్తి రామకోటయ్య, కనపర్తి రోశయ్య, సాంబిరెడ్డి, ఎడ్లపల్లి వెంకటి, రత్తయ్య, చల్లా యాదగిరి, కణతాల శ్రీను, రాంబాబు, బండారు శ్యాంసుదర్, షేక్ అబ్దుల్, నూతలపాటి వెంకటనారాయణ తదిరతులు పాల్గొన్నారు. అనంతసాగర్ గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజలు ఘనస్వాగతం పలకడంతో గ్రామంలో సందడిగా మారింది. బాణాసంచా, మహిళల నృత్యాలు, కోలాటం ఆకట్టుకున్నాయి.





